SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.

**7036644111, 9490140565**

సంపుటి: 41 | సంచిక: 178 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 7 మే 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై వీడని ఉత్కంఠ!

- విజయ్‌కు షాక్ ఇచ్చిన గవర్నర్..
- సంఖ్యాబలం చూపిస్తేనే అనుమతి

4



## ఏడేళ్ల బాలుడి హత్యాచారం

- యూపిలో దారుణ ఘటన
- దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

4



## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు


# ఎస్ఐపీబీ ఆమోదం

- ఏపీకి రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడుల వెల్లువ!
- రిలయన్స్ డేటా సెంటర్‌కు పచ్చజెండా..
- 39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు
- 25 ప్రాజెక్టులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం
- అనుమతుల్లో 'ఏపీ బ్రాండ్' సృష్టిద్దాం: సీఎం



**అమరావతి, మే 5 (మనసులో మాట):** రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలా ర్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతి పాదనా ఒప్పందంగా మారాలని, కుదుర్చుకున్న ప్రతీ

మిగతా 5 లో



## వేగంగా రైతులకు విత్తన సరఫరా

మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

పంటలకు ట్రేసిబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం

వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్లపై సీఎం సమీక్ష

5



## హైదరాబాద్ మెట్రో

# ఫేజ్-2కు ఆమోదం



**సీఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు**

- జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సీఎం
- డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ

2

### కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్

ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్

కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ, ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణకు సంబంధించిన అనుమతులు, నిధులపై సుదీర్ఘంగా చర్చించారు.

**న్యూఢిల్లీ, మే 6:** రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను

మిగతా 2 లో

# ఐపీఎస్ ఆపరేషన్

**ప్రజా రక్షణ కోసమా? పబ్లిసిటీ స్టంట్ కోసమా?**

పోలీసింగ్ వైఫల్యాన్ని వదిలేసి.. కెమెరాల ముందు 'సింగం' ఫోజులా?

మల్కాజిగిరి సీపీ సుమతి 'మఫ్టీ' డ్రామాపై నెటిజన్ల ఫైర్



శాంతిభద్రతల పరిరక్షణ అంటే క్షేత్రస్థాయిలో నిఘాను బలోపేతం చేయడమా.. లేక సినిమాల్లో మాదిరిగా మఫ్టీలో వెళ్లి సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడమా? ఇప్పుడు ఇదే ప్రశ్న హైదరాబాద్ పోలీస్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మల్కాజిగిరి నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన సుమతి గారు, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ వద్ద అర్ధరాత్రి వేళ నిర్వహించిన 'ఆపరేషన్ మఫ్టీ'పై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదంతా కేవలం సోషల్ మీడియాలో 'హైప్' కోసమేనని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు.

2



2

## వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

**నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు.

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

**గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ**



.. వివరాలు 2లో



## కాంగ్రెస్‌ది 'దగా' రైతు మేళా..

- డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం
- ఎకరాకు రూ. 15 వేల భరోసా ఏమైంది?
- రాహుల్, రేవంత్ రైతులను వంచించారు..
- రుణమాఫీ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- హనుమకొండలో సర్కారుపై నిప్పులు

వివరాలు 3వ పేజీలో



# ఐపీఎస్ ఆపరేషన్..

## ప్రజా రక్షణ కోసమా? పబ్లిసిటీ స్టంట్ కోసమా?

**మల్కాజిగిరి సీపీ సుమతి 'మఫ్టీ' డ్రామాపై నెటిజన్ల ఫైర్**

**పోలీసింగ్ వైఫల్యాన్ని వదిలేసి.. కెమెరాల ముందు 'సింగం' ఫోజులా?**

**హైదరాబాద్, మే 6:** శాంతిభద్రతల పరిరక్షణ అంటే క్షేత్రస్థాయిలో నిఘాను బలోపేతం చేయడమా.. లేక సినిమాల్లో మాదిరిగా మఫ్టీలో వెళ్లి సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడమా? ఇప్పుడు ఇదే ప్రశ్న హైదరాబాద్ పోలీస్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మల్కాజిగిరి నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన సుమతి గారు, దిల్‌స-ుఖ్‌నగర్ బస్టాండ్ వద్ద అర్ధరాత్రి వేళ నిర్వహించిన 'ఆపరేషన్ మఫ్టీ'పై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదంతా కేవలం సోషల్ మీడియాలో 'హైప్' కోసమేనని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు.

### వివాదాస్పదంగా 3 గంటల 'మఫ్టీ' వేచిచూపు

నగర కమిషనర్ స్థాయి అధికారి అర్ధరాత్రి వేళ ఒంటరిగా బస్టాండ్ వద్ద మూడు గంటల పాటు నిల్చున్నారంటే, అక్కడ పెట్రోలింగ్ వ్యవస్థ ఎంతలా నిర్వీర్యమైందో స్పష్టమవుతోంది. ఆ మూడు గంటల పాటు అటుగా ఒక్క పోలీస్ వాహనం కూడా రాకపోవడం శాఖాంతర్గత వైఫల్యానికి నిదర్శనం. ఆ వైఫల్యాన్ని సరిదిద్దాల్సింది పోయి, తానే బాధితురాలిగా మారి ఆకతాయిలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం వెనుక 'సెల్ఫ్ పబ్లిసిటీ' దాగి ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. కేవలం కొందరు పోకిరీలను పట్టుకోవడానికి ఒక ఐపీఎస్ అధికారి తన విలువైన సమయాన్ని ఇలా వెచ్చించడం ఎంతవరకు సమంజసమని పోలీస్ వర్గాల్లోనే చర్చ నడుస్తోంది.

### రీల్స్ కోసం ఆరాటమా?

ఈ ఆపరేషన్ జరిగిన తీరు చూస్తుంటే, అంతా ఒక పక్కా ప్లాన్ ప్రకారం షూటింగ్ జరిగినట్లుగా ఉందని విమర్శకులు అంటున్నారు. ఎస్సై వచ్చి సెల్యూట్ చేయడం, వెంటనే కెమెరా కళ్లు ఆ దృశ్యాలను బంధించడం.. ఇవన్నీ చూస్తుంటే సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే లక్ష్యంగా ఈ డ్రామా నడిచినట్టు తెలుస్తోంది. "మేడం.. నిజంగా మీకు మహిళా భద్రతపై చిత్తశుద్ధి ఉంటే, నగరంలో షీ టీమ్స్ (ర్రాష్ట్రవ ్యముఎం) ను బలోపేతం చేయండి, సీసీ కెమెరాల నిఘా పెంచండి.. అంతేకానీ ఇలా మఫ్టీలో వెళ్లి బేరాలాడటం ఏంటి?" అని నెటిజన్లు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

### బడా బాబుల జోలికి వెళ్లరా?

రోడ్లపై తిరిగే సామాన్య ఆకతాయిలను పట్టడం సులభమే కానీ, రాజకీయ అండదండలతో చెలరేగిపోయే బడా బాబులు, అవినీతి తిమింగలాలపై ఇలాంటి మఫ్టీ ఆపరేషన్లు ఎందుకు చేయడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. కేవలం సామాన్యులను పట్టుకుని 'లేడీ సింగం' అనిపించుకోవడం కంటే, వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దడంపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తానికి సుమతి గారి 'సాహసం' ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద వివాదానికే తెరలేపింది.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

## నిగవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్, మే 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల



జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

## నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, మే 6:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల



బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శివధర్ రెడ్డి నియామకంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, మే 6:** రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# వేటుకు వేళాయే

## బీజేపీ ప్రక్షాళనకు హైకమాండ్ సన్నాహాలు

## బెంగాల్ వ్యూహాన్ని అమలు చేసే యోచన

## పార్టీకి అందుబాటులో ఉండాలని ఆదేశాలు

## గ్రూపులు కట్టే లీడర్లకు సీరియస్ వార్నింగ్

## సోషల్ మీడియా ఖాతాలపైనా దృష్టి

## పీఎం మోదీ సభ తర్వాత ఫుల్ ఫోకస్

**హైదరాబాద్, మే 6:** తెలంగాణలో పార్టీ బలోపేతంపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి కేంద్రీకరించినట్టు సంకేతాలు వస్తున్నాయి. బెంగాల్‌లో అమలు చేసిన వ్యూహాన్ని ఇక్కడా ప్రయోగించి, రాష్ట్రంలో అధికారాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్గతంగా మార్పులు తీసుకువచ్చి, కేడర్‌ను క్రమబద్ధీకరించే దిశగా హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. పార్టీ కోసం కష్టపడే నేతలను గుర్తించి, వారికి బాధ్యతలు అప్పగించే విధానాన్ని అమలు చేయాలని యోచిస్తున్నారు. కేవలం హోదా కోసం కొనసాగుతున్న వారిని పక్కన పెట్టే చర్యలు మొదలయ్యే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. బెంగాల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన సునీల్ బన్సల్, భూపేంద్ర యాదవ్‌లకు తెలంగాణ వ్యవహారాలపై బాధ్యతలు అప్పగించే అవకాశముందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### షో లీడర్లకు వార్నింగ్

ప్రచారం వరకు పరిమితమైపోయిన నేతలపై కఠిన నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో మాత్రమే చురుకుగా ఉండే వారికి ప్రాధాన్యం తగ్గించి, నేలస్థాయిలో పని చేసే వారికే అవకాశాలు కల్పించే విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమయ్యే నేతలకే పదవులు కట్టబెట్టే దిశగా ఆలోచన సాగుతోంది. నేతల మధ్య సమన్వయం లోపించడంతో గతంలో పలు ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదని అగ్రనాయకత్వం అంచనా వేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అంతర్గత విభేదాలను తగ్గించి, ఒకే దిశలో పార్టీని నడిపించే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి.



### గ్రూపులు కడితే పక్కన పెట్టుడే

పార్టీలో వర్గపోరు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే నేతలపై కట్టడి విధించాలనే యోచనలో ఉన్నారు. జిల్లాల స్థాయిలో బాధ్యతలు అప్పగించి, పనితీరు ఆధారంగా భవిష్యత్ అవకాశాలు ఇవ్వాలనే విధానం అమలు చేయనున్నట్టు సమాచారం. పనితీరు ఆధారంగానే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించే అవకాశం ఉందని, అదే పాత ధోరణి కొనసాగిస్తే అవకాశాలు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### కేంద్ర పథకాలపై మరింత ప్రచారం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, విడుదల చేసిన నిధులపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కేంద్ర సహకారాన్ని వివరించే ప్రయత్నం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఇంటింటికీ వెళ్లే ప్రణాళిక సిద్ధమవుతోంది.త్వరలో జరిగే ప్రధాని సభను భారీగా నిర్వహించి పార్టీ శక్తిని ప్రదర్శించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ సభ తర్వాత ఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టి కార్యాచరణను వేగవంతం చేయాలని పార్టీ నేతలు భావిస్తున్నారు.

# సీఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

## జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం

## డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ

హైదరాబాద్, మే 6: తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.



# కాంగ్రెస్‌ది 'దగా' రైతు మేళా.. డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం



- ఎకరాకు రూ. 15 వేల భరోసా ఏమైంది?
- రాహుల్, రేవంత్ రైతులను వంచించారు..
- రుణమాఫీ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- హనుమకొండ సదస్సులో సర్కారుపై నిప్పులు

**వరంగల్, మే 6:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు డిక్లరేషన్ కేవలం ఒక 'బోగస్ పత్రం' అని, డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దారుణంగా వంచించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హనుమకొండలో బుధవారం నిర్వహించిన 'రైతు సంగ్రామ సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని, ప్రజలు ఆ పార్టీకి 'పిండం' పెడితేనే రైతులకు న్యాయం జరుగుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో నాడు రాహుల్ గాంధీ 34 హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్కటి కూడా అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. "రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు? రైతుకూలీలకు ఇస్తామన్న రూ. 12 వేలు, కౌలు రైతులకు రూ. 14 వేలు ఏమయ్యాయి?" అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే రైతులు దండం పెట్టడం ఆపి, కాలర్ పట్టుకుని హామీల గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్నది 'మెగా రైతు మేళా' కాదు.. 'దగా రైతు మేళా' అని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. రూ. 50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం రూ. 12 వేల కోట్లతో చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. "రాష్ట్రంలో ఏదైనా ఒక ఊరిలోనైనా రుణమాఫీ సంపూర్ణంగా జరిగిందని నిరూపిస్తే, నేను వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఈ సవాల్‌ను రేవంత్ రెడ్డి లేదా తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారా?" అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'ఎనుముల' రేవంత్ కాదు.. 'ఎగవేతల' రేవంత్ అని, ఆయన ఒక రెగ్యులర్ సీఎం కాదు.. ఢిల్లీ దయతో ఉన్న 'రెన్యూవల్ సీఎం' అని సెటైర్లు వేశారు.

### రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

కాంగ్రెస్ 'రాబంధు' పాలనలో వెయ్యి మందికి పైగా రైతులు బలయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "రైతు సోదరులారా.. గుండె ధైర్యం కోల్పోవద్దు, ఆత్మహత్యలకు పాల్పడవద్దు. రెండేళ్లలో ఈ రాబంధుల రాజ్యం పోయి, మళ్లీ రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సదస్సులో తీర్మానం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతుల కోసం రూ. 5 లక్షల కోట్లు ఖర్చు పెట్టి వారిని రాజులను చేశారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు ఆపేసి, ఆ పైసలను రాహుల్ గాంధీకి కప్పం కడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు రైతుల బంధువు కాదు.. 'రాహుల్ బంధు' నడుస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు కానీ.. ధాన్యం కొనుగోలు తెలియదని, బస్తాల్లో డబ్బులు మోయడం తెలుసు కానీ.. యూరియా బస్తాలు ఇవ్వడం తెలియదని ఎద్దేవా చేశారు. "తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారు.. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుంది" అని సీఎంను హెచ్చరించారు. రైతులకు అండగా ఉండాలని, కాంగ్రెస్ వంచనను ఎండగట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ విష ప్రచారం

**141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా**

**95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం**

**రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు**

**ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ**

**పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**



**హైదరాబాద్, మే 6:** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# గాలివాన బీభత్సం

**విద్యుత్ పునరుద్దరణకు గ్రామస్థుల డిమాండ్**

**సిద్దిపేట, మే 6:** గాలి వాన బీభత్సం సృష్టించడంతో జన జనజీవనం అతల కుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. విద్యుత్ స్తంభాలు గాలివానకు కుప్పకూలాయి. రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. భారీ గాలివాన రావడంతో కొత్తపల్లి,టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 11కేవి విద్యుత్తు స్తంభాలు గాలివానకు కిందపడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో గాలివానకు రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడ్డాయి. వందల ఎకరాల్లో వరి పంట చేతికి వచ్చిన సమయంలో నేలరాడంతో రైతులకు నష్టం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నారు. కొత్తపల్లి సర్పంచ్ శ్యామల ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రోడ్డుపై ఉన్న భారీ వృక్షాలను తొలగించి రాకపోకలను సరి చేశారు. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించడంతో మండల వ్యాప్తంగా పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

**బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి**

**మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ**



**హైదరాబాద్, మే 6:** రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రాహుల్, రేవంత్‌పై వ్యాఖ్యలు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

**మంత్రి సీతక్క డిమాండ్**

**హైదరాబాద్, మే 6:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

**ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు**

**రౌండ్ టేబులు సమావేశంలో కవిత**



**హైదరాబాద్, మే 6:** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# రైతులను ముంచి.. ఇప్పుడు మొసలి కన్నీరు

**నికేసీఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం**

**కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ, మే 6 :** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహూల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.



సంపాదకీయం

# ప్రజల ఆకాంక్షలను బీజేపీ గౌరవించాలి!

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు.. లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్దంగా ఉండా ల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి.. ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్‌ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సాన-ుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెంగాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

- సీఎం అభ్యర్థిపై సమాలోచనలు
- ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు

**కోల్‌కతా, మే 6:** పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.



# తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై వీడని ఉత్కంఠ!



- విజయ్‌కు షాక్ ఇచ్చిన గవర్నర్..
- సంఖ్యాబలం చూపిస్తేనే అనుమతి
- 118 మార్కును చేరుకోవడంలో టీవీకే తిప్పలు
- మద్దతు లేఖలపైనే ఆశలు

**చెన్నై:** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలు కూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఏఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

**పాట్నా, మే 6:** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.



# ఏడేళ్ల బాలుడి హత్యాచారం

యూపిలో దారుణ ఘటన

దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

**లక్నో, మే 6:** ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.





# సీఈసీ నియామకంలో సీజే తొలగింపు కేసు

విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం

**న్యూఢిల్లీ, మే 6:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరపు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్థనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ..ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించక పోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సీఈసీ, ఈసీ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ కేంద్రం చట్టం చేసింది. అయితే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన లేవనెత్తారు. ఈ చట్టం కింద జరిగిన నియామకాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

# రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమో వారికి చెప్పాలని స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

### వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపీబీ సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.






# వెయ్యి కోట్ల పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి. అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు. ఈ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీసిటీని ఎంచుకున్నందుకు క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఆయన స్వాగతం పలికారు. ఈ పెట్టుబడి రాష్ట్ర డిజిటల్, పారిశ్రామిక అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. క్యారియర్ వంటి సంస్థల రాకతో, డేటా సెంటర్లకు అవసరమైన కీలక పరికరాల తయారీ స్థానికంగానే జరిగి, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుందని మంత్రి లోకేశ్ తెలిపారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

### విధులకు ఏళ్లుగా గౌర్హాజరు.. 51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం

### క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్

**అమరావతి, మే 6 :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. . త్వరలోనే మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా ఇటువంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విధులకు గైర్హాజరైన వారిలో కాకుండా, మరో 33 మంది వైద్యులకు ప్రభుత్వం ఛార్జిమెమోలు జారీ చేసింది. వైద్య సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# పాపికొండలు యాత్రకు బ్రేక్

**రాజమండ్రి, మే 6:** రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు సూచన చేశారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండలు విహారయాత్ర' ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండలు యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతనే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది. యాత్ర పునఃప్రారంభానికి సంబంధించిన తదుపరి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నదీ ప్రవాహంలో ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్తగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




# వేగంగా విత్తన సరఫరా

### మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

### పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం

### వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం సమీక్ష



**అమరావతి, మే 6 :** ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై సీఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని సీఎం స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకంపై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సీఎం అన్నారు.

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

### కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి

### గురు, శుక్రవారాల్లో సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్

### బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న కలెక్టర్లు, ఎస్పీలు

### అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం

**అమరావతి, మే 6 :** ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జనశాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు.

# త్వరలో అక్షర గోవిందం

**తిరుమల, మే 6 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల సౌకర్యార్థం, సనాతన ధర్మ ప్రచారార్థం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి భారీ నిధులను మంజూరు చేశారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాలకు ఇచ్చే ధూపదీప నైవేద్యాల మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ బోర్డు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు 'అక్షర గోవిందం' అనే వినూత్న కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టనుంది. ఇందులో పాల్గొనే చిన్నారులకు అవసరమైన కిట్లను ఉచితంగా పంపిణీ చేయాలని బోర్డు నిశ్చయించింది. అలాగే, అలిపిరి వద్ద రూ. 4.75 కోట్లతో 'శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం' కోసం శాశ్వత యాగశాల నిర్మించనున్నారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ప్రముఖ గాయని డాక్టర్ శోభారాజును టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించారు. టీటీడీ విద్యా సంస్థల రూపురేఖలు మార్చేందుకు మొత్తం రూ. 161.40 కోట్లు కేటాయించారు. గత బోర్డులో కేటాయించిన రూ. 118 కోట్లకు అదనంగా మరో రూ. 43.40 కోట్లు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అటు వైద్య రంగంలో భాగంగా, 'శ్రవణం' ప్రాజెక్టులోని 150 మంది వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందజేయనున్నారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ రీఎంబర్స్‌మెంట్‌ను రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచుతూ బోర్డు ఆమోదం తెలిపింది. తిరుమలలో ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాలన్నింటినీ



ఒకే చోటుకు చేర్చి, పాలనా సౌలభ్యం పెంచేందుకు సరికొత్త పరిపాలనా భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సర్వదర్శనం క్యూలైన్లలో రూ. 4.55 కోట్లతో అదనపు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. గోగర్భం డ్యామ్ నుండి ఫిల్టర్ ప్లాంట్ వరకు రూ. 6 కోట్లతో అదనపు పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. అలిపిరి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు రూ. 4.25 కోట్లతో బస్సుల తనిఖీ కోసం శాశ్వత షెల్టర్లు నిర్మిస్తారు. అమరావతిలోని వెంకటపాలెం శ్రీవారి ఆలయంలో రూ. 36.95 కోట్లతో ఏడు అంతస్తుల మహా రాజగోపురం, అర్జిత సేవా మండపం వంటి భారీ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఖమ్మంలో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుని త్వరలోనే శ్రీవారి ఆలయ నిర్మాణాన్ని టీటీడీ ప్రారంభించనుంది. టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనంతో పాటు లడ్డూ కార్డులను జారీ చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# నెల్లూరులో మహానాడుకు భారీగా ఏర్పాట్లు

### మహానాడు సభాస్థలి వద్ద మంత్రుల భూమిపూజ

**నెల్లూరు, మే 6:** ఈ నెల 27వ తేదీ నుంచి 29 వరకు తెలుగుదేశం మహానాడు నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. కోవూరు నియోజకవర్గం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు ఏర్పాట్లకు వైభవంగా భూమి పూజ జరిగింది. ఏపీతో పాటు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, నేతలు, శ్రేణులు తరలి రానున్నారు. భూమి పూజలో ఎంపీ వేమిరెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణ, నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు రాష్ట్ర నేతలందరూ జిల్లాలోనే ఉంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా తీర్మానాలు ఉంటాయన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. బహిరంగసభకు 7 లక్షలకు పైగా కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. నెల్లూరులో మొదటిసారి మహానాడు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2200 ఎకరాల స్థలం ఉందని.. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తామే గెలుస్తామంటూ ప్రగల్భాలు పలికారు. ఒక్క స్థానంలోనూ వైసీపీని గెలిపించలేక పోయారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈసారైనా కనీసం ఒక స్థానాన్ని గెలిపించే దమ్ము నీకుందా?.. దమ్ముంటే గెలిపించి చూపించు' అంటూ కాకాణికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సవాల్ విసిరారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన: డీఎస్పీ నల్లపు లింగయ్య.



**నారాయణపేట, మే 06(సమయం న్యూస్)**నారాయణపేట జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సీ. హెచ్ ప్రియాంక ఐపీఎస్ ను నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నల్లపు లింగయ్య బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం మే06( సమయం న్యూస్). :** బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో రూ.1.46 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి ప్రారంభించారు.

## 18 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి

-- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నారాయణఖేడ్, మే 6:( సమయం న్యూస్) :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల నియామకాల ఫలితాలను త్వరలో విడుదల చేస్తామని వెల్లడించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బాలసదనాలు, అంగన్వాడీల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతగా పేర్కొంటూ, వాటి అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు జూ= నిధులు వినియోగిస్తామని తెలిపారు. అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని వివరించారు.గ్రామీణ స్థాయిలో ాచీవీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు. బాలసదనం బాలికలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే =ూ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలో శుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పిల్లల పునరావాస చర్యలు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రవేశాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్టాల్స్ భవన నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**గ్రేటర్ వరంగల్ మే06( సమయం న్యూస్). :** బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయం కోసం జనరల్ ఫండ్ నిధులు రూ.29 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న స్టాల్స్ తో పాటు, బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.95 లక్షల అంచనా వ్యయం తో ఇండోర్ స్టేడియం సమీపం లో నిర్మించనున్న స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులకు లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి..... ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ మహానగర అభివృద్ధికి గత ఐదేళ్లలో కీలక పురోగతి

● మేయర్ గుండు సుధారాణి



**గ్రేటర్ వరంగల్ మే06( సమయం న్యూస్).:** వరంగల్ మహానగర అభివృద్ధికి గత ఐదేళ్లలో కీలక పురోగతి సాధించినట్లు మేయర్ తెలిపారు. నగరానికి ఐదేళ్లపాటు సేవ చేసే అవకాశం రావడం గర్వకారణమని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో రూ. 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం లభించినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పాలకవర్గం సమష్టిగా పనిచేయడం వల్లనే ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.నగర భవిష్యత్తుకు కీలకంగా భావిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు పునాది పడినట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో భారీ నిధులు, ప్రాజెక్టులు సాధ్యమైనట్లు చెప్పారు.గత ఐదేళ్లలో రూ. 3,331 కోట్ల వ్యయంతో 6,676 అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వీటిలో సుమారు 60 శాతం పనులు పూర్తవగా, మిగిలినవి వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా రూ. 950 కోట్లతో ఆధునిక మౌలిక వసతులు అభివృద్ధి చేసినట్లు చెప్పారు. స్మార్ట్ రోడ్లు, జంక్షన్లు, చెరువుల సుందరీకరణ ద్వారా నగరానికి కొత్త రూపు తీసుకొచ్చినట్లు తెలిపారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించి, ప్రతిరోజూ నీటి సరఫరా సాధ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, వరదల సమయంలో వేగవంతమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు.రూ. 100 కోట్ల ఇ్రాఎ నిధులతో రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జులు, చెరువుల అభివృద్ధి చేపట్టినట్లు చెప్పారు. అదేవిధంగా రూ. 25 కోట్ల ప్రత్యేక నిధులు, రూ. 550 కోట్ల ఖ×ణఖీతో వరద నివారణ చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఖిలా వరంగల్ ఔటర్ మోటు అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించి, వరద ముప్పును తగ్గించే కీలక ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చౌరస్తా నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, నాలాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.వరంగల్, హన్మకొండ, కాజీపేట సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. దేశ విదేశాల ప్రతినిధులు వరంగల్ అభివృద్ధిని ప్రశంసించడం గర్వకారణమని అన్నారు.ప్రజల విశ్వాసమే తమ బలమని, వరంగల్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని మేయర్ స్పష్టం చేశారు.

## బక్రీద్ పండుగను పరస్పరం మతాలను గౌరవించుకుంటు,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

● వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్



**వికారాబాద్, మే,06(సమయం న్యూస్) :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ మరియు పశుసంవర్ధక శాఖల సంయుక్త సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో కొ ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానంద్ మరియు సంబంధిత అధికారులు, పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎస్పీ ముందుగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు, సిబ్బంది మోహరింపు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కొత్లాపూర్, రావులపల్లి, బషీరాబాద్ రైల్వే గేట్ వద్ద 3 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, అలాగే అంగడి చిట్టంపల్లి, మైతాబ్ ఖాన్ గూడ, అంతరం, లక్ష్మీనారా యణ పూర్ క్రాస్ రోడ్ ప్రాంతాల్లో 4 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు మరియు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, వ్యక్తిగత దాడులు, గుంపుల దాడులుగా చేయడం కూడా శిక్షార్హమైన నేరమని ప్రజలకు సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమా నాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు యువతకు శాంతి, సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు .సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితరాల్లో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. బక్రీద్ పండుగను పరస్పరం మతాలను గౌరవించుకుంటూ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానంద్, జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, తాండూర్ డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,జిల్లా సిఐ లు, ఆర్ఐ లు,ఎస్సై లు,ఆర్ఎస్ఐ లు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం..

- నేలకూలిన విద్యుత్ స్తంభాలు..
- వరి పంటకు తీవ్ర నష్టం..
- స్తంభించిన రాకపోకలు..
- అంధకారంలో గ్రామాలు..
- అధికార యంత్రాంగంపై విమర్శలు..







**రాయపోల్, మే 06:**రాయపోల్ మండలంలో మంగళవారం రాత్రి కురిసిన గాలి వాన బీభత్సం సృష్టించింది. తీవ్ర గాలులతో ప్రజల జనజీవనం అతలాకుతలమైంది. మండలంలోని పలు గ్రామాల్లో చేతికి వచ్చిన వరి పంట నేలకూలడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.

గాలివాన ప్రభావంతో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో రాత్రి నుంచే గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పలు గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. కొత్తపల్లి, టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారులపై భారీ వృక్షాలు పడిపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.అలాగే 11 కేవీ విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో ప్రమాదం తృటిలో తప్పింది. మండల కేంద్రంలో గాలివాన కారణంగా రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడిన ఘటనలు చోటుచేసుకున్నాయి.వందల ఎకరాల్లో వరి పంట నేలరాలడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నారు.కొత్తపల్లి సర్పంచ్ శ్యామల మల్లేశం ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రహదారులపై పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.మండల వ్యాప్తంగా పంట నష్టం, విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పండుగ వాతావరణం కనిపించేలా కొడంగల్ పట్టణాన్ని ముస్తాబు చేయాలి

- సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద రెడ్డి
- ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన..



**కొడంగల్ మున్సిపల్,(మం)మే,06(సమయం న్యూస్) :** పండుగ వాతావరణం కనిపించేలా కొడంగల్ పట్టణాన్ని ముస్తాబు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద రెడ్డి అధికారులకు సూచించారు. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనలో భాగంగా వివిధ ఏర్పాట్లపై సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి కడ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేదిక, సభ, పార్కింగ్ ప్రాంగణం పరిధిలో ఎల్ ఇ డి స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సౌండ్ సిస్టమ్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. లైవ్ కవరేజ్ చేసే క్రమంలో డ్రోన్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేయాలనీ ఆయన అధికారులకు సూచించారు.కమిషనర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు జగన్,కడ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ఐఇ రాములు, డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, మే 6 : ( సమయం న్యూస్ ) :** పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్పరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశు గ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా.

- జిల్లా పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం
- జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్




**వికారాబాద్, మే,06(సమయం న్యూస్) :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి విభాగం వారీగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సమీక్షించారు. దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. బాధితులకు సకాలంలో తక్షణ న్యాయం అందించడం పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని, ప్రతి కేసును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి, ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని మరియు పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని (ʋవఎష్ట్రఅశీశ్రీ–శీస్త్రఎ) వినియోగించుకోవాలని సూచించారు. సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులను ఉపయోగించి తక్షణమే నేరస్తుల జాడను కనుగొనాలని ఆదేశించారు. జిల్లాలో నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు మరియు ప్రతి కెమెరాను జియో–ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరస్థలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు.మిస్సింగ్ కేసుల ఛేదనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఎస్పీ ఆదేశించారు.ముఖ్యంగా మహిళలు మరియు చిన్నపిల్లలకు సంబంధించిన కేసుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, వాటిని సవాలుగా తీసుకుని ఛేదించాలని, వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందని సూచించారు. క్షేత్రస్థాయిలో బీట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం ద్వారా గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగు పరచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాత్రి పహారా (Night Patrolling) మరియు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై (Drunk and Drive) కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను పెంచాలని, కేసులలో అరెస్టులను పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. అరెస్ట్ పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని, పెండింగ్ చీదీఔంపై దృష్టి సారించి వాటిని అమలు చేయాలని, కేసుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, (డీ సీ ఆర్ బీ) డీఎస్పీ జానయ్య,డిటీసీపీ డీఎస్పీ శ్రీనివాసులు,వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగుట్టుకున్న సెల్ ఫోన్ (సీఈఐఆర్) పోర్టల్ సహాయంతో బాధితులకు అందజేసిన దౌల్తాబాద్ ఎస్సై వేణుకుమార్




**దౌల్తాబాద్ మండలం,మే,06(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ (మండలం)సలింపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ మరియు ఈర్లపల్లి గ్రామానికి చెందిన నాయికోటి బందెప్ప బాధితులు వీరిద్దరూ (సెల్ ఫోన్ లు) పోయినట్లు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.పోయిన సెల్ ఫోన్ ను (సీఈఐఆర్) పోర్టల్ సహాయంతో రికవరీ చేసి బుధవారం బాదితులకు పోలీస్ స్టేషన్ లో అందించినట్లు దౌల్తాబాద్ ఎస్సై వేణుకుమార్ తెలిపారు.ఫోన్ అందుకున్న బాధితులు ఎస్సై వేణుకుమార్ మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.ఎల్. సంగీత



**సంగారెడ్డి, మే 06:-సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు.అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.

# సహకార బ్యాంక్ నియోజక వర్గ స్థాయి సమావేశం

- పాల్గొన్న ప్రభుత్వ సలహా దారు పోచారం శ్రీనివాస్ రెడ్డి.



**బాన్సువాడ మే 06( సమయం న్యూస్). :** ప్రజా పాలన – ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డి జిల్లా సహకార శాఖ ఆద్వర్యంలో బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బాన్సువాడ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, పాల్గొన్న కామారెడ్డి జిల్లా సహకార అధికారి శ్రీ రామ్మోహన్ గారు, బాన్సువాడ వ్యవసాయ-ాణూ శ్రీమతి అరుణ గారు,మార్కెటింగ్ అధికారులు,బాన్సువాడ అన్ని బ్యాంకుల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు

# తేమశాతం 100 శాతం ఉండాలి

**భూపాల పల్లి మే06( సమయం న్యూస్).:** బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలం లక్ష్మరెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను మాయిశ్చర్ మీటర్ ద్వారా పరీక్షించారు.ధాన్యంలో మాయిశ్చర్ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఆలస్యం జరుగకుండా కొనుగోలు చేసి వెంటనే కేటాయించిన ధాన్యం మిల్లలకు రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకొచ్చారో, మాయిశ్చర్ శాతం ఎంత ఉందో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేసి, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనులు వేగంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం రవాణాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన జిల్లా మాజీ కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,



**యాలాల మండలం, మే,06(సమయం న్యూస్) :** యాలాల మండల్ కేంద్రం లో బుధవారం గౌరారపు వెంకటప్ప(చిరంజీవి) కూమారుడు నరేష్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వికారాబాద్ జిల్లా మాజీ కో -అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభా రాజురెడ్డి, 11వ వార్డ్ నెంబర్ మలిగేరి నర్సమ్మ,కార్యదర్శి హైమద్ రాజాక్ తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విఠల్



**రాయికోడ్ సమయం న్యూస్ 06** రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి వివిధ గ్రామాల సర్పంచులు రాధా తుకారం , నరేష్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ నాయకులు సంగమేష్ ప్రకాష్ రాజు అంజన్న యాదవ్ శ్రీకాంత్ విఠల్ మచందర్ బాబురావు కుటుంబ సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## టోకెన్ పద్ధతి ని ఖచ్చితం గా పాటించాలి

- అకాల వర్షాల నేపథ్యంలో.. కేంద్ర నిర్వాహకులు,రై తులు అప్రమత్తం గా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగాం మే06( సమయం న్యూస్)** :ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో ఆలస్యం జరగకుండా... టోకెన్ పద్ధతి ని పక్కాగా అమలు చేస్తూ.... ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు బుధవారం నర్మేట్ట మండలం బొమ్మకూరు గ్రామం లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికం గా సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్ర నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు ఇచ్చారు టోకెన్ పద్ధతి ని అమలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు రావని, కాంట కరెక్ట్ గా చేసి... వెంట వెంటనే కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లు లకు తరలించాలన్నారు లారీ లు సమయానికి రాకపోతే... తక్షణమే సమాచారం అందించాలన్నారు కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లు లకు తరలించని వెహికిల్ యాజమాన్యం పైన తప్పకుండ చర్యలు ఉంటాయన్నారు కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కి సంబందించిన అన్నీ రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని...సరిపడా గన్ని బ్యాగ్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు ఒాజూఎం లో కూడా త్వరగా కొనుగోలు అయిన ధాన్యం వివరాలను అప్లోడ్ చేయాలన్నారు అనంతరం రైతుల తో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ పైన వారి అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు

అకాల వర్షాల నేపథ్యంలో..... ధాన్యం తడవకుండా టార్ఫాలిన్ లను కప్పి పెట్టుకోవాలని కలెక్టర్ వారికి సూచించారు

## శుక్రవారం కొడంగల్ కు సీఎం వస్తున్న సందర్భంగా... ముఖ్యమంత్రి ని కలిసేందుకు అవకాశం కల్పించాలని..

- కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం
- అందించిన మైనారిటీ నాయకులు ఎస్.ఎం గౌసన్



**కొడంగల్ మున్సిపల్, మే,06(సమయం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటి తరపున మేము ముఖ్యమంత్రిని కలసి మా సమస్యలు విన్నవించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. కొడంగల్లో రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్ సుభానీ దర్గా, స్మశాన వాటికలు, ఆషుర్ఖానాల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో యథా స్థానంలో పునర్ నిర్మించేందుకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. కావున మేము ముఖ్య మంత్రిని కలిసి మా సమస్యను వివరించేందుకు అవకాశం ఇవ్వాలని ఎస్.ఎం గౌసన్ ఆధ్వర్యంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని కడా కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎస్.ఎం గౌసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్, రిజ్వన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ సీ. హెచ్.ప్రియాంక ఐఏఎస్



**నారాయణపేట, మే,06(సమయం న్యూస్) :** జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును త్రైమాసిక తనిఖిలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము పరిసరాలను చూసి భద్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్డీవో రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ లో 8వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా...క్షేత్రాస్థాయి లో ఏర్పాట్లు పరిశీలన



**కొడంగల్ మున్సిపల్, మే,06(సమయం న్యూస్) :** ఈనెల 8 వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి కొడంగల్ కు రానున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా అధికారులు మరియు కొడంగల్ మున్సిపల్ చెర్మెన్ నందారం ప్రశాంత్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.

# UPSC - CSE 2027 పరీక్ష కోసం అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ను నిర్వహించబడును

### -జిల్లా అల్పా సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఎం.ఏ రషీద్ నారాయణపేట



**నారాయణపేట, మే,06(సమయం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వంజిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయము, నారాయణపేట తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు ఖూరాజ -- జూజు 2027 పరీక్ష కోసం 2026-2027 విద్యా సంవత్సరంలో (100) మైనారిటీస్ (ముస్లిములు క్రైస్తవలు, సిక్కులు, జైనులు, బౌద్ధలు మరియు పార్సీల) అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహించబడును. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాం గులకు 5% సీట్ల కేటాయించడం జరుగు ను.హైదరాబ ాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుంది. ఈ కోచింగ్‌లో డిజిటల్ క్లాస్-రూమ్స్, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, లైబ్రరీ, ఇంటర్నెట్ ఒ వై-ఫై సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అవసరమైతే వసతి సౌకర్యం కూడా కల్పించబడే అవకాశం ఉంది. ఖూరాజ -- జూజు 2027 యొక్క ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ఏదైనా డిగ్రీ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థుల ద్వారా తేది:07-05-2026 నుండి ఆన్‌లైన్ http://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి మరియు దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ: 31-05-2026 అలాగే ప్రవేశ పరీక్షా తేదీ:14-05-2026 న అన్ని జిల్లా కేంద్రము లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడును. తల్లిదండ్రుల/పోషకుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు మించకూడదు. ఇతర వివరాల కొరకు ఫోన్: 040-23236112 (పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 వరకు) సంప్రదించవలెను. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని తెలియజేయునైనది. ఎం.ఏ రషీద్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి,నారాయణపేట.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం, మే 6 : ( సమయం న్యూస్ ) :** పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి , ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# యాంకి గ్రామంలో నాభి శిలా(బొడ్రాయి ) సరస్వతి దేవి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం.

- మంగళవారం మొదటిరోజు ప్రత్యేక పూజలు,విగ్రహాల ఊరేగింపు
- రెండవ రోజు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన. బోనాలు
- గ్రామస్తులు,విద్యా మేధావులు, దాతల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.





**దౌల్తాబాద్, మే 06(సమయం న్యూస్ ):** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామంలో నూతనంగా నిర్మిం చిన సరస్వతి దేవి, నాభి శిలా (విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం రెండు రోజులపాటు కన్నుల పండుగా నిర్వహించడం జరిగింది. మొదటి రోజు అఖండ దీపారాధన,స్వస్తి పుణ్యహావాచనం, గణపతి, గౌరీపూజ,లక్ష్మీ గణపతి, చండిహోమం, అనంతరం ప్రతిష్టాపన విగ్రహాలను గ్రామం లోని పురవిధుల గుండా ఊరేగింపు చేసి దాన్యాదివాసం కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు అభిషేకం, అలంకరణ, విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం, మధ్యాహ్నం ఆడబిడ్డల చేత నీటి బిందాలతో జలాభిషేకం చేయించారు. జయాభి హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, మధ్యాహ్నం 2గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం అమ్మవారికి బోనాలనైవేద్యం సమర్పించారు. ఇట్టి దైవ కార్యక్రమాన్ని గ్రామపెద్దలు య-ువకులు విద్యా వేత్తలు దాత సహకారంతో ఘనంగా నిర్వహించాము ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు, యువకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య నీటి వినియోగం పై దృష్టి

**జిల్లా కలెక్టర్ కే హైమవతి**

**సిద్ధిపేట మే06 ( సమయం న్యూస్). :** బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ, ఈఈ, డిఈ, ఏఈ లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా మే-8వ తేదీ సమర్థ నీటి విడుదల కొరకై గేట్ల నిర్వహణ మరియు ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువలలో కంపచెట్లు-గుర్రపు డెక్క తొలగించడం. మే-9వ తేదీ చెరువులలో కంప చెట్లు- గుర్రపు డెక్క తొలగించడం, సమతుల్య నీటి వినియోగం కార్యాలయాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు నీటిపారుదల శాఖ అధికారులు పగడ్బందిగా నిర్వహిం చాలి. జిల్లాలో 8 వ తేదీన ఆయా మండలాల్లో, 9 వ తేదీనఆయా నియోజకవర్గంలోని పెద్ద రిజర్వాయర్ ల వద్ద ప్రాంత రైతులతో సమావేశపరిచి ప్రాజెక్టులో నీటి లభ్యత యొక్క రైతులు పూర్తి సమాచారం కెనాల్ నుండి నీటి విడుదల వల్ల ఆయకట్టు వివరాలు మరియు మిషన్ భగీరథ, పరిశ్రమలకు అందించే పూర్తి వివరాలను రైతులకు తెలియజే యాలి. మండలాల్లో మండల ప్రజా ప్రతినిధులకు, నియోజకవర్గం లో ఏంఎల్ఏ, ఏంపి, ఏంఎల్ సి, స్థానిక ప్రజాప్రతినిధులుకు ఆహ్వానం అందించాలని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆయకట్టు ఎంత వచ్చింది, గృహాలకు అందజేసే మిషన్ భగీరథ నీటి సరఫరా, వివిధ పరిశ్రమలకు అందించే నీటి సరఫరాతో పాటు భూ గర్భ నీరు పెరుగుదల గూర్చి ప్రజలకు తెలపాలని ఈ మొత్తం కార్యక్రమం పండగ వాతావరణంలో విజయవంతం చెయ్యాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎస్ ఈ సుధాకిరణ్, గజ్వేల్ ఎస్ ఈ లక్ష్మణ్, డిఐఓ నాగరాజు, ఈ ఈ, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన





**హుస్నాబాద్ మే06( సమయం న్యూస్) :** కోహెడ మండలం బస్వాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చిన రైతులు.వెంటనే జిల్లా కలెక్టర్ హైమావతి తో ఫోన్ లో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్..రైతులకు ధాన్యం కొనుగోలు లో బారదన్, టార్పాలిన్ సమస్య రాకుండా చూసుకోవాలని , లారీలో ఎప్పటికప్పుడు వెంట వెంటనే లోడ్ పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..

## రైతు వారోత్సవాలను విజయవంతం చేయాలి

**కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ మే06( సమయం న్యూస్). :** జిల్లాలో మే 4 నుంచి 9 వరకు జరుగుతున్న రైతు వారోత్సవాలను అధికారులు, రైతులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. తాంసి మండలం హాస్నాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అవగాహన కోసం ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఆధునిక సాంకేతికత, ముఖ్యంగా డ్రోన్ల వినియోగంతో సాగు ఖర్చులు తగ్గుతాయని సూచించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని, అవసరమైన సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ల ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించారు. అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే ఆర్.రామ్మోహన్ రెడ్డి



**పూడూర్ మండలం, మే,06(సమయం న్యూస్) :** పూడూరు మండలం రేగడి మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ఏటూరు నాగారం మే06( సమయం న్యూస్). :** కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏటూరు నాగారం మండలం 16.50 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న కొండాయి వంతెన నిర్మాణ పనుల పురోగతిని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొండాయి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం 16.50 కోట్ల రూపాయల నిధులతో వంతెన నిర్మిస్తుందని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన వంతెన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. జూన్ - జూలై నాటికి ప్రజలకు వంతెన అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వరద ప్రవాహం గ్రామం లోకి పోటెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండాయి గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్.



**నిర్మల్ మే06( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ను, కోర్టు కార్యాలయంలో పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సమావేశమయ్యి పలు అంశాలపై చర్చించారు.

## ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి అదనపు స్థలాలు సమకూర్చుకోవాలి

**● జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**





**నిర్మల్ మే06( సమయం న్యూస్) :** ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి ముందు జాగ్రత్తగా అదనపు స్థలాలు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదామును వెంటనే సిద్ధం చేయాలన్నారు. అవసరమైతే అదనంగా ధాన్యపు సంచులు నిలువ చేయడానికి స్థలాలను అన్వేషించాలని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యాన్ని అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. సిసి కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

**● ఎంపీ వద్దిరాజు వినతి ... స్పందించిన రైల్వే మంత్రి వైష్ణవ్**



**ఖమ్మం, మే 6 : ( సమయం న్యూస్ ) :** భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.



# ఓపెనర్ల పోరే గెలుపు నిర్ణయం

### సన్‌రైజర్స్-పంజాబ్ మ్యాచ్‌కు వెట్టోరి వ్యూహాలు

**హైదరాబాద్, మే 6 :** సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు పంజాబ్ కింగ్స్ మధ్య జరగనున్న కీలక పోరుకు ముందు సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెట్టోరి తన వ్యూహాలను వెల్లడించారు. ప్లేఆఫ్స్ పోటీలో నిలవాలంటే ఈ మ్యాచ్ అత్యంత కీలకమని పేర్కొంటూ, ముఖ్యంగా తొలి ఆరు ఓవర్లలోనే మ్యాచ్ గెలుపోటములు నిర్ణయమవుతాయని అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఓపెనింగ్ జోడీలదే కీలక పాత్రగా ఉండబోతోందని ఆయన చెప్పారు. సన్‌రైజర్స్ తరఫున ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ దూకుడు ఆటతో ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే సామర్థ్యం కలిగి ఉండగా, పంజాబ్ జట్టులో ప్రభుసిమ్రన్ సింగ్, శిఖర్ ధావన్ లేదా జానీ బెయిర్‌స్టో వంటి ఓపెనర్లు మ్యాచ్‌ను ఒక్కసారిగా మలుపుతిప్పగలరని హెచ్చరించారు. అందుకే వీరిని వీలైనంత త్వరగా అవుట్ చేయడంపైనే తమ బౌలర్లు దృష్టి సారిస్తారని చెప్పారు. ఇక సన్‌రైజర్స్ వ్యూహంపై మాట్లాడుతూ, పవర్‌ప్లేలోనే భారీ స్కోరు నమోదు చేసి మ్యాచ్‌పై పట్టు సాధించడమే లక్ష్యమని తెలిపారు. పంజాబ్ బౌలింగ్ దాడిలో ఉన్న కగిసో రబాడ, అర్షదీప్ సింగ్ వంటి పేసర్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వేగంగా పరుగులు సాధిస్తూ వికెట్లు కోల్పోకుండా తొలి ఓవర్లను ఉపయోగించుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గత రికార్డులను పరిశీలిస్తే ఈ రెండు జట్ల మధ్య పోటీ ఎప్పుడూ ఉత్కంఠభరితంగానే సాగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని భారీ స్కోరు నమోదు చేయాలని భావించే అవకాశం ఉంది. మొత్తానికి పవర్‌ప్లేలో ఏ జట్టు ఆధిపత్యం ప్రదర్శిస్తుందో, ఆ జట్టుకే విజయం దగ్గరవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## టీమిండియా తలుపుతట్టుతున్న
# వైభవ్ సూర్యవంశీ

### బిషప్ జట్టులో ఓపెనర్‌గా చోటు

**న్యూఢిల్లీ, మే 6 :** ఐపీఎల్ 2026 సీజన్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనలతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాడు. ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా మొదటి బంతి నుంచే దాడి చేస్తూ సిక్సర్లతో విరుచుకుపడుతున్న అతని ఆటతీరు అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. దీంతో అతడిని టీమిండియాలోకి తీసుకోవాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ మాజీ దిగ్గజ బౌలర్, వ్యాఖ్యాత ఇయాన్ బిషప్ భారత ద్వితీయ శ్రేణి టీ20 జట్టును ఎంపిక చేస్తూ వైభవ్‌కు ఓపెనర్‌గా చోటు ఇచ్చాడు. ఆశ్చర్యకరంగా, ఐపీఎల్‌లో రాణిస్తున్న యశస్వి జైస్వాల్ను పక్కన పెట్టి ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. వైభవ్‌తో పాటు ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్కు అవకాశం ఇచ్చిన బిషప్, బ్యాకప్ ఓపెనర్‌గా ప్రభ్‌సిమ్రన్ సింగ్ను ఎంపిక చేశాడు. "లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం వైభవ్ సరైన ఎంపిక. అతడు అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధంగా ఉన్నాడు" అని బిషప్ వ్యాఖ్యానించాడు. మిడిల్ ఆర్డర్‌లో శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటీదార్లను ఎంపిక చేసిన బిషప్, ఆల్‌రౌండర్లుగా కృనాల్ పాండ్య, నితీశ్ కుమార్ రెడ్డిలకు చోటు ఇచ్చాడు. బౌలర్ల జాబితాలో భువనేశ్వర్ కుమార్, ప్రిన్స్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ, యుజ్వేంద్ర చాహల్లకు స్థానం కల్పించాడు. ఇదిలా ఉండగా, ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశముండటంతో, వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య వంటి యువ ఆటగాళ్లకు జాతీయ జట్టులో చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు భారత క్రికెట్ బోర్డు రెండు టీ20 జట్లను రూపొందించే యోచనలో ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలన్నింటితో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రం దూరంలో లేదని చెప్పవచ్చు.






# టాప్‌లో సన్‌రైజర్స్!

- పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి హైదరాబాద్
- పంజాబ్ కింగ్స్ పై 33 పరుగుల తేడాతో ఘన విజయం
- అదరగొట్టిన ఇషాన్ కిషన్, క్లాసెన్
- వృథా అయిన కూపర్ కొన్నోలీ వీరోచిత సెంచరీ
- పద్నాలుగు పాయింట్లతో నంబర్ వన్ స్థానం






**హైదరాబాద్, మే 6:** ఐపీఎల్ టోర్నీలో సన్ రైజర్స్ హైదరాబాద్ అదరగొడుతోంది. అద్భుత విజయాలతో పాయింట్ల పట్టికలో ఏకంగా అగ్రస్థానానికి దూసుకెళ్లింది. బుధవారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్ పై 33 పరుగుల తేడాతో సన్ రైజర్స్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో హైదరాబాద్ ఖాతాలో పద్నాలుగు పాయింట్లు చేరాయి. ఇప్పటివరకు పదకొండు మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఏడింటిలో గెలిచి పట్టికలో టాప్ లో నిలిచింది. పంజాబ్ కింగ్స్ పది మ్యాచ్ లలో ఆరు విజయాలతో పదమూడు పాయింట్లు సాధించి రెండో స్థానానికి పడిపోయింది.

### ఆకాశమే హద్దుగా..

సొంతగడ్డపై టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 19 బంతుల్లోనే 38 పరుగులు చేసి మెరుపు శుభారంభం అందించాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ 32 బంతుల్లో 55 పరుగులతో అదరగొట్టాడు. మిడిలార్డర్ లో హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం సృష్టించాడు. కేవలం 43 బంతుల్లో 69 పరుగులతో పంజాబ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. వీరు సమష్టిగా రాణించడంతో హైదరాబాద్ జట్టు భారీ స్కోరును ప్రత్యర్థి ముందు ఉంచగలిగింది. పంజాబ్ బౌలర్లలో యుజ్వేంద్ర చాహల్ 32 పరుగులిచ్చి ఒక వికెట్ తీయగా లాకీ ఫెర్గూసన్, అర్షదీప్ సింగ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

### ఒంటరి పోరాటం..

భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఏడు వికెట్లు కోల్పోయి 202 పరుగులకే ఆ జట్టు పరిమితమైంది. బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరినప్పటికీ కూపర్ కొన్నోలీ ఒంటరి పోరాటం చేశాడు. ఏకంగా 59 బంతుల్లో అజేయంగా 107 పరుగులు సాధించి వీరోచిత సెంచరీ నమోదు చేశాడు. మార్కస్ స్టోయినిస్ 14 బంతుల్లో 28 పరుగులు, సూర్యాన్ష్ షెడ్గే 17 బంతుల్లో 25 పరుగులతో ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్ల నుంచి ఆశించిన సహకారం లేకపోవడంతో పంజాబ్ కు పరాజయం తప్పలేదు. సన్ రైజర్స్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్ 34 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. శివాంగ్ కుమార్ 45 పరుగులిచ్చి రెండు వికెట్లు తీయగా నితీశ్ కుమార్ రెడ్డి 12 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకుని అద్భుతమైన ఎకానమీతో ఆకట్టుకున్నాడు. సమష్టి కృషితో సన్ రైజర్స్ ఈ మ్యాచ్ లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుని పట్టికలో అగ్రస్థానాన్ని ఆక్రమించింది.




# ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ షెడ్యూల్ విడుదల

### ఫైనల్ వేదిక మార్పు వెనుక కారణాలివే



**న్యూఢిల్లీ, మే 6 :** ఐపీఎల్ 2026 సీజన్ చివరి దశకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి అధికారికంగా ప్రకటించింది. మార్చి 28న ప్రారంభమైన ఈ టోర్నీ, మే 31న జరిగే గ్రాండ్ ఫైనల్‌తో ముగియనుంది. అయితే ఈసారి ఫైనల్ వేదికలో కీలక మార్పు చోటుచేసుకుంది. గత సీజన్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోమ్ గ్రౌండ్ అయిన ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఫైనల్ జరగాల్సి ఉన్నప్పటికీ, అనూహ్య కారణాలతో వేదికను మార్చి అహ్మదాబాద్‌కు తరలించారు. చివరి మ్యాచ్ ఇప్పుడు నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ సీజన్ ప్లేఆఫ్స్ షెడ్యూల్ ప్రకారం, మే 26న క్వాలిఫైయర్-1 మ్యాచ్ హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనుంది. మే 27న ఎలిమినేటర్, మే 29న క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లు న్యూ ఛండీఘర్ వేదికగా నిర్వహిస్తారు. అన్ని ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే సౌకర్యాన్ని కూడా కల్పించారు. బెంగళూరు నుంచి ఫైనల్ వేదిక మార్పుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నట్లు సమాచారం. టికెట్ల కేటాయింపుపై ఏర్పడిన వివాదం ఒక కారణంగా నిలవగా, భద్రతా అంశాలు మరో ముఖ్య కారణంగా మారాయి. గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రేక్షకులు హాజరయ్యే ఫైనల్‌ను నిర్వహించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావించి, బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఇక అహ్మదాబాద్‌కు ఇది వరుసగా నాలుగోసారి ఐపీఎల్ ఫైనల్ ఆతిథ్యం ఇవ్వనున్న సందర్భం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా పేరుగాంచిన నరేంద్ర మోదీ స్టేడియం లక్ష మందికి పైగా ప్రేక్షకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యంతో ఉండటం వల్లే బీసీసీఐ మళ్లీ అదే వేదికను ఎంపిక చేసింది. మొత్తానికి, మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్‌లో ఏ జట్టు కిరీటాన్ని సొంతం చేసుకుంటుందో అన్న ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది.

# థామస్ కప్ హీరోలకు నిరాశ

### గౌరవం దక్కలేదంటూ సాత్విక్ ఆవేదన




**న్యూఢిల్లీ, మే 6 :** భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి స్వదేశంలో ఎదురైన చేదు అనుభవాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. థామస్ కప్‌లో దేశానికి గౌరవం తీసుకువచ్చినా, తిరిగి భారత్‌కు చేరుకున్నప్పుడు కనీస గుర్తింపు కూడా దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సమావేశంలో మాట్లాడిన సాత్విక్, ఎయిర్‌పోర్ట్‌లో తమకు ఎలాంటి స్వాగతం లభించలేదని తెలిపారు. "మేము జట్టు జెర్సీలతో వచ్చినా ఎవరూ గుర్తుపట్టలేదు. క్రికెట్, రాజకీయాలపైనే అందరి దృష్టి ఉంది. 'బాగా ఆడారు' అని చెప్పే ఒక్క మాట కూడా వినిపించలేదు" అని అన్నారు. అంతేకాకుండా, ప్రపంచ స్థాయి ఆటగాళ్లు హెచ్ ఎస్ ప్రణయ్, కిదాంబి శ్రీకాంత్ ఎయిర్‌పోర్ట్ బయట సాధారణంగా క్యాబ్‌ల కోసం ఎదురుచూసిన దృశ్యం తనను కలచివేసిందని చెప్పారు. దేశానికి ప్రతిష్ట తెచ్చిన ఆటగాళ్లకు కనీస సౌకర్యాలు కూడా లభించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ అనుభవాల నేపథ్యంలో సాత్విక్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. "మాకు కోట్లు అవసరం లేదు. కనీసం ఒక చిన్న పిల్లవాడు వచ్చి మీ ఆట బాగుందని చెబితే చాలు. కానీ ఇక్కడ ఆ సంస్కృతి లేదు. అందుకే నా పిల్లలను ఈ ఆట వైపు రానివ్వను" అంటూ భావోద్వేగంగా స్పందించారు. ఇక సోషల్ మీడియాలో జరిగే ట్రోలింగ్‌పైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిచినప్పుడు పట్టించుకోని వారు, ఓడినప్పుడు మాత్రం తీవ్ర విమర్శలు చేస్తారని అన్నారు. వ్యక్తిగత విషయాలను కూడా లాగుతూ ట్రోల్ చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే 'ఎక్స్' వేదికను వదిలేశానని, త్వరలో ఇన్‌స్టాగ్రామ్‌ను కూడా విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. చిరాగ్ శెట్టి కూడా ఇదే భావన వ్యక్తం చేస్తూ, దేశం కోసం ఆడే ఆటగాళ్లకు తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమని అన్నారు. పనికిమాలిన వినోద వీడియోలకు ఉన్న ఆదరణ, క్రీడాకారులకు దక్కడం లేదని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు భారతదేశంలో క్రికెట్‌కు బయట ఉన్న క్రీడల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని మరోసారి బయటపెట్టాయి. క్రీడా సంస్కృతి మారాల్సిన అవసరాన్ని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.

సమయం






# లెనిన్ నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్ విడుదల

**హైదరాబాద్, మే 6 :** అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'లెనిన్' చిత్రం నుంచి తాజా అప్‌డేట్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బురు రూపొందిస్తున్న ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న భాగ్యశ్రీ భోర్సె పుట్టినరోజు సందర్భంగా ఆమెకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ 'భారతి' అనే పాత్రలో కనిపించనుండగా, విడుదలైన పోస్టర్‌లో ఆమె సాంప్రదాయిక లుక్‌లో ఆకట్టుకుంటోంది. మీసాలతో పద్ధతిగా కనిపించిన ఈ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తీసుకురానుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక అఖిల్ తన కెరీర్‌లో తొలిసారిగా చిత్తూరు ప్రాంతం నేపథ్యంగా సాగే రగ్గడ్ మాస్ పాత్రలో కనిపించనున్నాడు. అతని పాత్రతో పాటు 'భారతి' పాత్ర కథను ఎలా ప్రభావితం చేస్తుందన్నదే చిత్రంలో ప్రధాన ఆకర్షణగా మారనుంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ఎస్. థమన్ అందిస్తున్నారు. అలాగే ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలను నవీన్ నూలి నిర్వహిస్తుండగా, ఆర్ట్ వర్క్‌ను అవినాష్ కొల్ల అందిస్తున్నారు. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 26, 2026న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుండగా, అఖిల్ కెరీర్‌లో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. అభిమానులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# నితిన్ కొత్త సినిమా షురూ

**హైదరాబాద్, మే 6:** యంగ్ హీరో నితిన్ కథానాయకుడిగా రూపొందుతున్న కొత్త చిత్రం నేడు ఘనంగా ప్రారంభమైంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమం పూజా కార్యక్రమాలతో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు చిత్ర యూనిట్ సభ్యులు హాజరై సందడి చేశారు. ఈ సినిమాతో సోము నర్రి దర్శకుడిగా పరిచయం అవుతుండగా, 'అశోకవనంలో అర్జున కళ్యాణం'తో గుర్తింపు పొందిన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీతాన్ని సురేష్ బొబ్బిలి అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, మే రెండో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. కథ, నటీనటులు, సాంకేతిక బృందం కలసి ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడేలా చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న సితార సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను కూడా భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు సిద్ధమైంది. నితిన్‌కు మంచి కమర్షియల్ విజయాన్ని అందించేలా ఈ సినిమాను రూపుదిద్దుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఇతర నటీనటులు మరియు సాంకేతిక బృందం వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. మొత్తానికి, ఈ కొత్త ప్రాజెక్ట్‌తో నితిన్ మరో హిట్ సాధిస్తాడా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.



# 'ఎల్లమ్మ'లో హీరోయిన్ క్లారిటీ.. మృణాల్ దాదాపు ఫైనల్

'బలగం' సినిమాతో భావోద్వేగాలను హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు యెల్దండి, తన రెండో ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్న 'ఎల్లమ్మ' చిత్రంతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. హీరోయిన్ ఎంపికపై నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు ముగిసే దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో కథకు కీలకమైన, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న మహిళా పాత్ర కోసం దర్శకుడు ఎంతో జాగ్రత్తగా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. మొదట ఈ పాత్ర కోసం సాయి పల్లవిని సంప్రదించినట్లు వార్తలు వచ్చినప్పటికీ, తేదీల సమస్యల కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కు దూరమైనట్లు సమాచారం. ఆ తరువాత కీర్తి సురేష్ పేరు బలంగా వినిపించగా, ఒక దశలో ఆమె ఎంపిక దాదాపు ఖాయమని కూడా ప్రచారం జరిగింది. అంతేకాకుండా శృతి హాసన్, భాగ్యశ్రీ భోర్సే, రుక్మిణి వసంత్ వంటి పలువురు నటీమణుల పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చినట్లు తెలిసింది. అయితే తాజా సమాచారం ప్రకారం 'సీతారామం' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ ఈ పాత్రకు దాదాపు ఖరారైనట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసే సామర్థ్యం ఉన్న మృణాల్, ఈ సినిమాకు పెద్ద బలం అవుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఆమె ఎంపికపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న అంశం ఏమిటంటే, ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'పార్శి' అనే శక్తివంతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ఆయన లుక్‌కు మంచి స్పందన లభించింది. అంతేకాకుండా, ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు, శిరీష్‌లు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. హీరోయిన్ ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే చిత్రీకరణ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల్లో కూడా పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తానికి, కథ, నటీనటులు, సాంకేతిక బృందం కలిసి 'ఎల్లమ్మ' సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నాయి. దర్శకుడు వేణు యెల్దండి మరోసారి తన ప్రత్యేక శైలిలో ప్రేక్షకులను మెప్పిస్తాడా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# నేహా శెట్టి ఫోటోలు వైరల్

యువ నటి నేహా శెట్టి తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. గ్లామర్‌తో పాటు స్టైలిష్ లుక్‌లో కనిపించిన ఆమె చిత్రాలు అభిమానులను ఆకట్టుకుంటూ, నెటిజన్ల నుంచి విపరీతమైన స్పందనను దక్కించుకుంటున్నాయి. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి హీరోగా వచ్చిన 'మెహబూబా' సినిమాతో నేహా శెట్టి తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, తర్వాత సిద్ధు జొన్నలగడ్డతో కలిసి నటించిన 'డీజే టిల్లు' చిత్రంతో ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా 'రాధిక' పాత్రలో ఆమె నటన, గ్లామర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఆ తరువాత కొన్ని తెలుగు సినిమాల్లో నటించినప్పటికీ, పెద్ద విజయాలు మాత్రం అందుకోలేకపోయింది. కొంతకాలంగా ఆమెకు అవకాశాలు తగ్గినట్లు కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమాలో ఒక ప్రత్యేక గీతంలో కనిపించినప్పటికీ, సినిమా నిడివి కారణంగా ఆ సన్నివేశాన్ని తొలగించినట్లు సమాచారం. అయితే సినిమాల కంటే సోషల్ మీడియాలో మాత్రం నేహా శెట్టి యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లో ఉంటోంది. తాజాగా ఆమె షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు ట్రెండ్ అవుతుండగా, అభిమానులు ప్రశంసలతో పాటు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి, సినిమాల్లో అవకాశాలు తగ్గినా గ్లామర్, సోషల్ మీడియా యాక్టివిటీతో నేహా శెట్టి తన క్రేజ్‌ను కొనసాగిస్తూ దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో మంచి ప్రాజెక్టులతో ఆమె మళ్లీ బలంగా రీ-ఎంట్రీ ఇస్తుందా అన్నది చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **7036644111, 9490140565**

# సర్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

## మన ఓట్లను తొలగించేలా చంద్రబాబు దళం కుట్ర

- ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సిద్ధం కావాలి
- పార్టీ శ్రేణులకు సజ్జల హెచ్చరికలు



**అమరావతి, మే 6 :** ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై మరింత అప్రమత్తంగా ఉండాలని.. 175 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు దీనిపై మరింత అవగాహన పెంచుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అందుకు అవసరమైన టెక్నికల్ నాలెడ్జ్‌ను పెంచుకోవాలని సూచించారు. 'ఎస్ఐఆర్ పేరుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగాలో తొలగించడం జరిగింది. మనం వైఎస్సార్సీపీ ఓటర్లు, సానుభూతిపరుల ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. ఒకసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం ఇబ్బందికరం అని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో–ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో–ఆర్డినేషన్) మెంబర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఓటర్లపై చంద్రబాబు, ఆయన టీమ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బీఎల్ఓలపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కావున మన తరుపున ఉండే బీఎల్ఏలు కూడా సమర్థులై, బీఎల్వోతో సమన్వయం చేసుకోవాలి. మనం ఎస్ఐఆర్‌ను అవకాశంగా తీసుకుని మన ఓటర్లను కాపాడుకోవాలి. బీఎల్ఓలు ఇప్పటికే మ్యాపింగ్ చేశారు.. కావున మనం ఏర్పాటుచేసుకున్న బీఎల్ఏలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి. ఎస్ఐఆర్ మొదలయ్యేలోగా మనం అందుకు అవసరమైన విధంగా సిద్దంగా ఉండాలన్నారు. బీఎల్ఏలు సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్ అయి ఉండి అందరితో సమన్వయం చేసుకోవాలి. పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్దంగా ఉంటుంది. బీఎల్ఏలకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇద్దాం. మనం నిరంతరం దీనిపై దృష్టిపెడితే సార్వత్రిక ఎన్నికలను సులువుగా గెలవచ్చు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనం విజయం సాధించవచ్చు. ఎస్ఐఆర్ పై చర్చ అనంతరం రాష్ట్రంలో రైతులకు సంబంధించి ఈ వారంలో వచ్చేవారం ఆసుపత్రుల సందర్శన, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం వంటి కార్యక్రమాలను మనం షెడ్యూల్ చేసుకున్నాం. అందరితో సమన్వయం చేసుకుని ముందుకెళ్ళాలి. కమిటీల వెరిఫికేషన్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నడుస్తోంది, మీరు మరింత వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన సపోర్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి. మనకు సంబంధించి ప్రతి కార్యక్రమం కూడా మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలి. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. చంద్రబాబు ప్రభుత్వ దోపిడీ, ఉన్మాదం, అవినీతి, రెడ్ బుక్ పాలనపై కూడా నియోజకవర్గాల్లో మీరు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన కన్నబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, వరికూటి అశోక్ బాబు, అబ్బయ్య చౌదరి, కొరుముట్ల శ్రీనివాసులు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లాది విష్ణు ఎస్ఐఆర్‌పై తమకు ఉన్న అవగాహన, అనుమానాలపై చర్చించి పార్టీ క్యాడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ఏ మాత్రం అజాగ్రత్త లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి చర్యలు

### మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్

**అమరావతి, మే 6:** రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలోని ఏపీ అసెంబ్లీలో మైనార్టీస్ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహ్మద్ నసీర్ మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. పీఎంజేవీవై కింద రూ.275 కోట్ల నిధుల విడుదల చేసినట్లు చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్ల డీపీఆర్‌లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. గుంటూరు, నంద్యాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇమామ్, మౌజన్ల బకాయి గౌరవ వేతనాల విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన వారికి కొత్తగా గౌరవ వేతనాల ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రార్థనాలయాలకు పొజిషన్ సర్టిఫికెట్స్‌పైనా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లిం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. మైనారిటీలలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రూ.20 కోట్ల నిధులు కేటాయించామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని చైర్మన్ మహ్మద్ నసీర్ తెలిపారు. మైనారిటీ హాస్టళ్లలో ఖాళీల భర్తీపై చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయం, విద్య, ఉపాధి రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. బీసీ–ఈ దూదేకుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీలో ఉర్దూ టీచర్ల నియామకంపైనా చర్చించామని చెప్పారు. అన్ని రంగాల్లో మైనారిటీలకు సమాన భాగస్వామ్యం కల్పించడమే తమ కమిటీ లక్ష్యమని ఆయన వివరించారు. మైనారిటీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్ నసీర్ వివరించారు.



# నేర సామ్రాజ్యానికి అధినేత జగన్

### ప్లానెట్ కిల్లర్స్ ఫారెస్ట్ డెస్ట్రాయిర్‌లో వైసీపీ నేరచరిత్ర

### టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

**అమరావతి, మే 6 :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. కిల్లర్, క్రిమినల్, మాఫియా పార్టీలకు అధ్యక్షుడని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. గొడ్డలి పార్టీ నేరాలు ప్రపంచ స్థాయికి ఎక్కాయన్నారు. వైఎస్ జగన్ అనుచరుడు.. ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి అరాచకాలు అన్నీ వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన ప్లానెట్ కిల్లర్స్ ఫారెస్ట్ డిస్ట్రాయర్ డాక్యుమెంటరీలో వైసీపీ నేర చరిత్ర అంతా బయట పడిందని విమర్శించారు. బుధవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విలేకర్లతో మాట్లాడుతూ..2003లో సీఎం నారా చంద్రబాబుపై అలిపిరి క్లేమోర్ మైన్ దాడిలో ఈ కొల్లం గంగిరెడ్డి నిందితుడిగా ఉన్నాడని గుర్తు చేశారు. వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కూడా అతడు ప్రధాన నిందితుడిగా ఉన్నారని చెప్పారు. అలాంటి వ్యక్తులతో వైఎస్ జగన్ అంటకాగుతున్నారని మండిపడ్డారు. 30 క్రిమినల్ కేసులు ఉన్న జగన్ రెడ్డి, 27 కేసులు ఉన్న కొల్లం గంగిరెడ్డి బెయిల్‌పై బయట తిరుగుతున్నారని వివరించారు. జగన్ సహవాసం అంతా ప్రపంచ స్థాయి స్మగ్లర్లు, నేరస్తులతోనే అని ఆమె వ్యంగ్యంగా అన్నారు. సీఎం చంద్రబాబు ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షిస్తుంటే.. వైఎస్ జగన్ స్మగ్లర్లు, నేరస్తులతో చెట్టపట్టాల్ వేసుకుని తిరుగుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో వాడే గొడ్డళ్లన్నీ ఇడుపులపాయి నుంచే వెళ్లాయని ఆరోపించారు. జగన్ రెడ్డి విజయవాడ, తాడేపల్లి వదిలి బెంగళూరులో కూర్చొని నేరాలు, ఘోరాలకు స్కెచ్‌లు వేస్తున్నట్లుగా తమకు అనుమానం కలుగుతోందన్నారు. వైసీపీలో ఏ నాయకుడి వెనుక చూసినా నేర చరిత్ర ఉంటుందని పంచుమర్తి అనురాధ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా చాలా మంది వైసీపీ నాయకుల నేర చరిత్రలు జావా డిస్కవర్‌లోకి వస్తాయని పేర్కొన్నారు. వైసీపీని గొడ్డలి పార్టీ అంటారా? అంటూ ఆ పార్టీకి చెందిన మహిళా నేత వాపోతోందన్నారు. వివేకానందరెడ్డిని గొడ్డలితో ఏడుసార్లు నరికి దారుణంగా హత్య చేశారని తెలిపారు. అలాంటి పార్టీని గొడ్డలి పార్టీ అనక మరేమంటారు? అని ఈ సందర్భంగా వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ చురకలంటించారు.



# బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి

### పట్టణంలో అన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా

### మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

**మచిలీపట్నం, మే 6 :** బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బుధవారం బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడం లో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014–19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్దిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారన్ని ÷ర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

# అతుకులు లేని జాతీయజెండా

### చేనేత కళాకారుడిని అభినందించిన మంత్రి లోకేష్





**అమరావతి, మే 6 (మనసులో మాట):** అశోక చక్రంతో సహా ఎటువంటి అతుకులు లేని జాతీయ జెండాను 8ఇ12 సైజులో తయారుచేసి పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ టాలెండ్ అవార్డు , భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సాధించిన రామలింగ సత్యనారాయణ... తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6ఇ12 జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8ఐ12 జాతీయ జెండాలను తయారుచేశారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫూర్తితో తాను తయారు చేసిన జాతీయజెండా ఒక్కసారైనా ఎర్రకోట పై ఎగరాలి, భారత దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాగా మన ఆంధ్రప్రదేశ్ కి గుర్తింపు రావాలన్నదే తన ఆకాంక్షగా రామలింగ సత్యనారాయణ చెప్పారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన చేనేత జాతీయ జెండా (8ఐ12). ఏకరీతిగా అశోక్ చక్రంలో దారాల అల్లిక చాలా కష్టమైనది. అతుకులులేని జాతీయ జెండా తయారుచేసిన రామలింగ సత్యనారాయణ కృషిని మంత్రి లోకేష్ అభినందించారు.

# అది మారణకాండ.. ఆపండి

## దేశం మొత్తం చూస్తోంది..

### గంగమ్మ జాతరపై చంద్రబాబుకు మేనకా గాంధీ లేఖ

### తిరుపతి గంగమ్మ జాతరలో జంతుబలులు నిలిపివేయాలని వినతి

### పలు రాష్ట్రాల్లో ఇప్పటికే జంతుబలులపై నిషేధం ఉందని ప్రస్తావన

### ముందుచూపు ఉన్న సీఎంగా పేరున్న మీరు దీన్ని ఆపలేరా అని లేఖలో ప్రశ్న





**అమరావతి, మే 6 :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ జంతు సంరక్షకురాలు మేనకా గాంధీ ఒక లేఖ రాశారు. తిరుపతిలో ఈ నెల 18, 19 తేదీల్లో జరగనున్న గంగమ్మ జాతర సందర్భంగా భారీ ఎత్తున జరిగే జంతు బలులను నిరోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గంగమ్మ ఆలయం వద్ద జాతర పేరుతో పెద్ద సంఖ్యలో జంతువులను బలి ఇవ్వనున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ హింసను ఆపాలని ఆమె కోరారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఇప్పటికే జంతు బలులను పూర్తిగా నిషేధించాయని మేనకా గాంధీ తన లేఖలో గుర్తుచేశారు. ఏపీకి పొరుగున ఉన్న కర్ణాటకలో కూడా జంతుబలులను నిషేధించి, వాటికి బదులుగా కొబ్బరికాయలు కొట్టేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నారని ఆమె ఉదహరించారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు సైతం ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. టెక్నాలజీతో పాటు అనేక విషయాల్లో దేశంలోనే అత్యంత ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు ఒకరని ప్రశంసించిన మేనకా గాంధీ, అలాంటి మీరు ఈ జంతుబలులను ఆపడం సాధ్యం కాదా? అని ప్రశ్నించారు. జంతుబలులు సమాజంలో హింసను ప్రేరేపిస్తాయని, ఇది మంచిది కాదని అభిప్రాయపడ్డారు. బలుల కోసం ఆలయాలకు వచ్చేవారు చాలా సందర్భాల్లో మద్యం సేవించి ఉంటారని, ఇది మరిన్ని హింసాత్మక ఘటనలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "జాతర పేరుతో జరిగే ఈ మారణకాండను దేశం మొత్తం చూస్తోంది. ఇవి దేశంలోనే అత్యంత దారుణమైన సామూహిక హత్యలుగా మారుతున్నాయి. ఏ కారణం లేకుండా వేలాది మూగజీవాలను చంపడం దారుణం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వవచ్చని, జంతుబలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా భక్తులను చైతన్యపరచాలని సూచించారు. గతంలో కూడా ఎంతోమంది యువకులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఈ బలులను ఆపాలని తనకు లేఖలు రాశారని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే జంతుబలులను ఆపేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబును మేనకా గాంధీ కోరారు.




# బంగారం, వెండి ధరలు తగ్గుముఖం

**హైదరాబాద్, మే 6 :** ఇటీవల రూ.1.5 లక్షల మార్క్ దిగువకు చేరిన బంగారం ధరలు మరింత తగ్గుముఖం పట్టాయి. బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది కొంత ఊరట కలిగించే పరిణామంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి ప్రభావంతో పసిడి ధరలు క్రమంగా దిగజారుతున్నాయి. తాజా వివరాల ప్రకారం, బుధవారం ఉదయం పరిస్థితిని పరిశీలిస్తే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,170గా నమోదైంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,36,740గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,220గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,36,890గా కొనసాగుతోంది. ఇక వెండి ధరల విషయానికొస్తే, స్వల్పంగా తగ్గుదల కనిపించింది. కిలోకు సుమారు వంద రూపాయల మేర పడిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,54,900గా నమోదైంది. అలాగే చెన్నైలో వెండి ధర రూ.2,64,900గా ఉండగా, బెంగళూరులో రూ.2,54,900గా కొనసాగుతోంది. మొత్తానికి, బంగారం, వెండి ధరలు తగ్గుతుండటంతో కొనుగోలుదారులు కొంత ఊరట పొందుతున్నారు. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఈ ధరల్లో మార్పులు కొనసాగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# హానర్ ప్లే 80 ప్లస్ లాంచ్

## భారీ బ్యాటరీతో ఆకట్టింపు



**బీజింగ్, మే 6 :** బడ్జెట్, మధ్యశ్రేణి విభాగాల్లో తన స్థాయిని మరింత బలపరచుకునేందుకు హానర్ సంస్థ చైనాలో 'హానర్ ప్లే 80 ప్లస్' స్మార్ట్‌ఫోన్‌ను అధికారికంగా విడుదల చేసింది. మూడు ఆకర్షణీయమైన రంగుల్లో, నాలుగు వేర్వేరు నిల్వ ఎంపికలతో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫోన్‌లో వినియోగదారులను ఆకట్టుకునే పలు కీలక ఫీచర్లను సంస్థ అందించింది. ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో కూడిన స్నాప్‌డ్రాగన్ 4 చిప్‌సెట్‌తో ఈ పరికరం పనిచేస్తుంది. రోజువారీ పనులను వేగంగా నిర్వహించేందుకు ఇది అనుకూలంగా ఉంటుందని కంపెనీ చెబుతోంది. సాఫ్ట్‌వేర్ పరంగా మ్యాజిక్ ఓఎస్ 10 యూజర్ ఇంటర్‌ఫేస్‌పై ఈ ఫోన్ నడుస్తుంది. ఇది వినియోగదారులకు స్మూత్ అనుభవంతో పాటు మెరుగైన భద్రతను అందిస్తుంది. ఈ ఫోన్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది దీని భారీ బ్యాటరీ. 7,500 మిల్లీ ఆంపియర్ గంటల సామర్థ్యం కలిగిన బ్యాటరీను ఇందులో అమర్చారు. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే సాధారణ వాడకంలో రెండు రోజుల పాటు పనిచేస్తుందని సంస్థ పేర్కొంది. అదనంగా, ప్రకాశవంతమైన డిస్ప్లే, మెరుగైన కెమెరా వ్యవస్థను కూడా ఇందులో అందించారు. ధరల విషయానికి వస్తే, చైనాలో బేస్ మోడల్ (6 జీబీ ర్యామ్ ం 128 జీబీ నిల్వ) ధర సుమారు రూ.24 వేలుగా నిర్ణయించారు. స్టోరేజ్ పెరిగే కొద్దీ ఇతర వేరియంట్ల ధరలు కూడా మారుతాయి. ప్రస్తుతం చైనా మార్కెట్లో అందుబాటులో ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్, త్వరలోనే భారత మార్కెట్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి, భారీ బ్యాటరీ, సరసమైన ధర, ఉపయోగకరమైన ఫీచర్లతో 'హానర్ ప్లే 80 ప్లస్' మధ్యశ్రేణి వినియోగదారులను ఆకట్టుకునేలా కనిపిస్తోంది.

# ఎస్‌బీఐ ఉద్యోగుల సమ్మె

**న్యూఢిల్లీ, మే 6:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. తమ వివిధ డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 25, 26 తేదీల్లో రెండు రోజులపాటు మెరుపు సమ్మె నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు ప్రభావితమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఉద్యోగ సంఘాల ప్రకారం, పెన్షన్ ఫండ్ మేనేజర్ ఎంపిక హక్కుతో పాటు మొత్తం 16 కీలక డిమాండ్లను యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సరైన స్పందన లేకపోవడంతో ఈ ఆందోళనకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి ఒప్పందాలు కూడా కేవలం నామమాత్రంగా మారిపోయాయని, వాటి అమలులో పారదర్శకత లేకపోవడం సమస్యను మరింత తీవ్రము చేస్తోందని సంఘాలు విమర్శించాయి. అసమ్మతి వ్యక్తం చేసే ఉద్యోగుల అభిప్రాయాలను పట్టించుకోకపోవడం వల్ల అసంతృప్తి పెరుగుతోందని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడాలంటే తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారులు ముందస్తుగా అవసరమైన బ్యాంకింగ్ పనులను పూర్తి చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రూ.1,254 కోట్ల క్లెయిమ్స్

**స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ రాయ్**



**హైదరాబాద్, మే 6 :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలను క్లెయిం చేసినట్లు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఆనంద్ రాయ్ వెల్లడించారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 24 శాతం పెరిగిందని తెలిపారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 10 శాతంగా ఉందని, రాబోయే మూడు నుంచి నాలుగేళ్లలో అది 12 నుంచి 15 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్య బీమాపై ప్రజల్లో అవగాహన పెరగడం, వైద్య ఖర్చులు అధికమవుతున్న నేపథ్యంలో ఇన్సూరెన్స్‌కు డిమాండ్ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్ల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కొత్త ఉత్పత్తులు, సేవలను విస్తరించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంస్థ 35కు పైగా ఆరోగ్య బీమా పాలసీలను మార్కెట్లో అందుబాటులో ఉంచి వినియోగదారులకు విభిన్న ఎంపికలను కల్పిస్తోంది. మొత్తానికి, తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్య బీమా రంగం వేగంగా విస్తరిస్తుండగా, స్టార్ హెల్త్ తన వ్యాపారాన్ని మరింతగా పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది.

# పబ్లిక్ వై-ఫై వాడుతున్నారా? జాగ్రత్త తప్పనిసరి

**హైదరాబాద్, మే 6 :** నేటి డిజిటల్ యుగంలో పబ్లిక్ వై-ఫై వినియోగం విపరీతంగా పెరిగింది. రైల్వే స్టేషన్లు, కాఫీ షాపులు, ఎయిర్‌పోర్టులు వంటి ప్రదేశాల్లో ఉచితంగా లభించే ఈ నెట్‌వర్క్‌లు సౌకర్యంగా అనిపించినప్పటికీ, వాటిలో దాగి ఉన్న ప్రమాదాలను చాలామంది గుర్తించరు. సరైన భద్రతా ప్రమాణాలు లేకపోవడం వల్ల హ్యాకర్లు సులభంగా వినియోగదారుల వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు దొంగిలించే అవకాశం ఉంటుంది. ఒకసారి డేటా లీక్ అయితే, బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడం వరకు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఇటీవలి కాలంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కూడా కొత్త కొత్త మార్గాలను అవలంబిస్తున్నారు. ముఖ్యంగా పబ్లిక్ వై-ఫై నెట్‌వర్క్‌లలో 'మధ్యవర్తి దాడి' వంటి పద్ధతులు ఉపయోగించి వినియోగదారుల డేటాను పట్టేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో హ్యాకర్లు అసలైన నెట్‌వర్క్‌ల మాదిరిగానే కనిపించే నకిలీ హాట్‌స్పాట్‌లను సృష్టించి, వాటికి కనెక్ట్ అయ్యే వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారు. వినియోగదారుడు సాధారణంగా ఇంటర్నెట్ వాడుతున్నానని భావించినప్పటికీ, అతని సమాచారం అంతా మూడో వ్యక్తికి చేరే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో పబ్లిక్ వై-ఫై వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండడం చాలా అవసరం. ముఖ్యంగా బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు వంటి సున్నితమైన పనులను ఇలాంటి నెట్‌వర్క్‌లలో చేయడం




పూర్తిగా నివారించాలి. వెబ్‌సైట్‌లను తెరిచేటప్పుడు అవి భద్రత కలిగిన వెర్షన్‌లో ఉన్నాయా లేదా అనేది తప్పనిసరిగా పరిశీలించాలి. అదేవిధంగా డేటాను రక్షించుకోవడానికి ప్రత్యేక సురక్షిత నెట్‌వర్క్ సేవలను ఉపయోగించడం మంచిది. ఇంకా వినియోగదారులు తమ ఖాతాలకు ద్వంద్వ భద్రతా విధానాలను అమలు చేయడం ద్వారా అదనపు రక్షణ పొందవచ్చు. పాస్‌వర్డ్‌లను తరచూ మార్చడం, అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండడం వంటి సాధారణ జాగ్రత్తలు కూడా పెద్ద ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. మొత్తానికి, సౌకర్యం కోసం పబ్లిక్ వై-ఫై వాడినా, భద్రత విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

# రూ.599తో 70 రోజులు..

## బీఎస్ఎన్ఎల్ సూపర్ ప్లాన్




రూ. 599తో 70 రోజులు.. బీఎస్ఎన్ఎల్ సూపర్ ప్లాన్

హైదరాబాద్, మే 6 : ప్రైవేట్ టెలికాం సంస్థలు టారిఫ్ ధరలను వరుసగా పెంచుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారులకు ఊరటనిచ్చేలా సరికొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలను అందించాలనే లక్ష్యంతో రూ. 599 ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం పెరుగుతున్న ఖర్చుల మధ్య ఈ ప్లాన్ సామాన్య వినియోగదారులకు ఉపశమనంగా మారింది. ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణ దీని సుదీర్ఘ కాలపరిమితి. ఒక్కసారి రూ. 599తో రీఛార్జ్ చేసుకుంటే వినియోగదారులు 70 రోజుల పాటు ఎలాంటి ఆందోళన లేకుండా సేవలను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 3 జీబీ హైస్పీడ్ డేటాను అందిస్తున్నారు. మొత్తం కాలపరిమితిలో 210 జీబీ డేటా లభించనుండగా, రోజువారీ పరిమితి పూర్తయిన తర్వాత కూడా తక్కువ వేగంతో ఇంటర్నెట్ సేవలు కొనసాగుతాయి. కేవలం కాలింగ్, డేటా సేవలకే పరిమితం కాకుండా వినోదాన్ని కూడా ఈ ప్లాన్‌లో భాగం చేశారు. 'బి టీవీ' సేవ ద్వారా లైవ్ టీవీ ఛానెల్స్‌తో పాటు తాజా సినిమాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో వినియోగదారులు అదనపు ఖర్చు లేకుండానే వినోదాన్ని ఆస్వాదించవచ్చు. అదే సమయంలో ఓటీటీ ప్రియులను దృష్టిలో ఉంచుకుని రూ. 499 ప్లాన్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌తో జియో హాట్‌స్టార్, సోనీ లివ్, జీ5 వంటి ప్రముఖ వేదికలను మూడు నెలల పాటు వీక్షించే అవకాశం కల్పిస్తోంది. ప్రైవేట్ టెలికాం సంస్థలు ఇలాంటి సేవలకు అధిక ధరలు వసూలు చేస్తున్న తరుణంలో, తక్కువ ధరలో ఈ సౌకర్యాలను అందించడం గమనార్హం. మొత్తానికి, పెరుగుతున్న టారిఫ్‌ల మధ్య తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను అందిస్తూ బీఎస్ఎన్ఎల్ మరోసారి వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# పోస్టాఫీసుల్లో పాన్ తప్పనిసరి.. కొత్త నిబంధనలు అమలు

**న్యూఢిల్లీ, మే 6 :** దేశవ్యాప్తంగా పోస్టాఫీసు సేవలు గ్రామీణ స్థాయికి విస్తరించి ఉండగా, ఇప్పుడు బ్యాంకింగ్ లావాదేవీల్లో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియా పోస్ట్ ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డు తప్పనిసరి చేస్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, సేవింగ్స్ ఖాతాలు, డిపాజిట్ పథకాలు, నగదు జమలు, ఉపసంహరణలు, టైమ్ డిపాజిట్లు, పెట్టుబడి పథకాలు వంటి అన్ని లావాదేవీలకు కస్టమర్లు తప్పనిసరిగా తమ పాన్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ చర్యల ద్వారా ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత పెంచడం, అక్రమ లావాదేవీలను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఆదాయ పన్ను నిబంధనలు 2026 ప్రకారం ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చారు. ఒకవేళ పాన్ కార్డు లేకపోతే లేదా అందుబాటులో లేకపోతే, వినియోగదారులు ప్రత్యేక ఫారం 97 సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో పేరు, చిరునామా, లావాదేవీ వివరాలు మరియు సంబంధిత ఆధార పత్రాలను ఇవ్వాలి. ఈ పత్రాలను పోస్టాఫీసులు భద్రపరచాల్సిన బాధ్యత వహిస్తాయి. అలాగే పోస్టాఫీసు పథకాలపై లభించే వడ్డీ ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పొందాలంటే ఫారం 121 సమర్పించాల్సి ఉంటుంది. గతంలో అమలులో ఉన్న 15జీ, 15హెచ్ ఫారంల స్థానంలో ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చారు. ఈ రికార్డులను కనీసం ఏడేళ్ల పాటు భద్రపరచాలని కూడా సూచించారు. గ్రామీణ




ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలకు పోస్టాఫీసులు కీలక కేంద్రాలుగా మారుతున్న నేపథ్యంలో, ఈ కొత్త నిబంధనలు వినియోగదారులకు తప్పనిసరిగా పాటించాల్సినవిగా మారాయి. ఇకపై పోస్టాఫీసుకు వెళ్లేటప్పుడు పాన్ కార్డు వెంట తీసుకెళ్లడం మర్చిపోతే, లావాదేవీల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.